www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -57 మంగళవారం 27 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## 1000 దాటిన కరోనా కేసులు...

### ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు

దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు

కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ

క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి




2లో

## ఈసారి ముందుగానే నైరుతి

ఏపీలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు: ఏపీఎస్డీఎంఏ అధికారిక ప్రకటన

మే 24నే కేరళను తాకిన వైనం

ఏపీలోనూ ముందుగానే ఎంట్రీ



2లో

## ఆర్మూర్, కూసుమంచి ఎస్ ఆర్ వో కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం..

త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు..

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



2లో.

## భారత్‌తో శత్రుత్వమే

# పాక్ ఏకైక లక్ష్యం

### కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ

పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ

పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి

దహొాద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం



2లో

## ప్రభాకర్‌రావుకు బిగ్ షాక్



రాజకీయ శరణార్థిగాఆశ్రయం కల్పించడానికి నిరాకరించిన అమెరికా

అమెరికాలోతేలదాచుకుంటున్న ఫోన్‌ట్యాపింగ్ కేసుప్రధాన నిందితుడు

ఇక ఆయననుఇండియాకు రప్పించడం మరింత సులువు

ఇప్పటికే ఆయనపాస్‌పోర్టు రద్దు చేసిన కేంద్రం రెడ్ కార్నర్

నోటీసు జారీ చేసినఇంటర్‌పోల్

హైదరాబాద్ : రాష్ట్రంతో దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐబి మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావుకు అమెరికాలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తనను రాజకీయ శరణార్థిగా పరిగణించాలంటూ ఆయన పెట్టుకున్న అభ్యర్థనను అమెరికా ప్రభుత్వం తిరస్కరించింది. మిగతాది 2లో...

## మంత్రివర్గ విస్తరణకు రాహుల్ ఓకే



త్వరలోనే పిసిసి కార్యవర్గ కూర్పు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

న్యూఢిల్లీ,**మే 26ప్రజావినికిడి,:**

ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. మిగతాది 2లో...

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు



ఫార్ములా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం

ఈ నెల 28న విచారణకు రావాలని నోటీసులో వెల్లడి

ప్రస్తుతం యూకే, అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్

తిరిగి వచ్చాక విచారణకు హాజరవుతానని సమాధానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నోటీసులు జారీ చేశారు. గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణ నిమిత్తం ఈ నోటీసులు పంపించారు. ఫార్ములా ఈ కేసు దర్యాప్తులో భాగంగా కేటీఆర్‌ను విచారించాలని ఏసీబీ అధికారులు నిర్ణయించారు. మిగతాది 2లో...

## ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు

ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ



హైదరాబాద్,,**మే 26ప్రజావినికిడి,:**

ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు: .మిగతాది 2లో...

## అందాల పోటీలకు 200 కోట్లు రైతన్నలకు మాత్రం మొండిచేయి

- ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు



2లో.

## దయ్యాలకు నాయకత్వం వహిస్తున్న

# కెసిఆర్ దేవుడెట్లయితడు?

రాష్ట్రంలో కాంగ్రెస్అమలు చేస్తున్న పథకాలు దేశానికేరోల్‌మోడల్

గిరిజనుల గురించిగత పదేళ్లలో ఒక్కసారైనా ఆలోచనలు చేశారా?

డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క



అచ్చంపేట/బల్మూరు:,**మే 26ప్రజావినికిడి,:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేటలో సోమవారం పలు విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించి, మరికొన్ని సబ్ స్టేషన్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బల్మూర్ మం డలం. గట్టుతుమ్మెన్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ..ప్రజలు కోరుకు న్న ప్రజా పాలనలలో దెయ్యాలకు నాయకత్వం వహించిన కెసిఆర్ దేవుడు ఎలా అవుతారని.. ఆయనను రాష్ట్రం పొలిమేరకు తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చుట్టూ దె య్యాలు ఉన్నాయని ఆయన కూతురు కవిత చె బుతోందని.. కానీ ఎన్నికల ముందే రాష్ట్ర ప్రజ లు ఆ దెయ్యాలను వదిలించుకొని ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. మరో రెండు దశాబ్దాల పాటు ఈ రాష్ట్ర అభివృద్ధికి కావలసిన ప్రణాళికలను ప్రజా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 27 మే 2025

## సాయి నగర్ లో అగ్ని ప్రమాదానికి గురి అయిన వారికి నిత్యవసర సరుకులు పంపిణీ..






**ప్రజావినికిడి,(నాగోల్):** సోమవారం రోజు సాయి నగర్ లో అగ్నికి ప్రమాదానికి గురి అయిన 37 కుటుంబాలకు సోమవారం రోజు జిహెచ్ఎంసి నీలిమ మేడం అదేవిధంగా లైన్స్ క్లబ్,మాధవి విజయలక్ష్మి ఆశ వారు ఇండ్లు కాలిపోయిన వారికి బియ్యం పప్పు మంచి నూనె బిస్కెట్ ప్యాకెట్ పంచడం జరిగింది ఈ కార్యక్రమం సాయి నగర్లోని సిపిఐ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి ఫై మీద మాట్లాడుతూ, ఇండ్లు ఖాళీ బూడిదై కట్టుబట్టల పైన నిస్సహాయులుగా ఎదురుచూస్తున్న వారిని,ఎన్జీవోస్ మరియు,సోషల్ ఆర్గనైజేషన్ వారు వారిని ఆదుకోవాలని అట్లాగే ఇప్పుడు రాబోయే రోజులు వర్షాకాలం కాబట్టి తొందరగా వారు గూడును ఏర్పరచుకునేలాగా వారికి తదితర సంస్థల వాళ్ళు ఆదుకోవాలని సిపిఐ పార్టీగా విజ్ఞప్తి అనేకమంది దాతలు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అదే దృష్టితో సాయి నగర్ లో అగ్ని ప్రమాదానికి గురి అయిన పేద కుటుంబాలను కూడా వారి సహాయ సహకారం అందించాలని మీ అందరితో విజ్ఞప్తి చేయుచున్నాము అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సాయి నగర్ స్థానిక నాయకులు పాషా అలాగే శాఖ కార్యదర్శిలు సాహెదా బేగం డి.రాములు, ధనమ్మ మున్నా అంజమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అజ్జకోలు వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయండి..

### కలెక్టర్ ఆదర్శ్ సురభి కు వినతి...

### అనంతరం మీడియాతో మాట్లాడిన కావలి అశోక్ కుమార్.



**ప్రజావినికిడి, (వనపర్తి):** వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని ఎర్రగట్టు నుండి అజ్జకోలు వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరమ్ మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్ అధ్వర్యంలో గ్రామ యువకులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కు సోమవారం నాడు వినతి పత్రం అందించి మాట్లాడారు.ఈ సందర్భంగా కావలి అశోక్ కుమార్ మాట్లాడుతూ,ప్రజలు మండల,జిల్లా కేంద్రానికి తరచుగా రవాణా చేయాల్సి వస్తున్నప్పుడల్లా రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అత్యవసర సమయాల్లో గర్భిణీ స్త్రీలకు,వృద్ధులను చికిత్సల కోసం తీసుకెళ్తున్నప్పుడు చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తు చేశారు.గ్రామ ప్రజల రవాణ కోసం యువకులం కలిసి 5కిలో మీటర్ల వరకు గుంతలను మట్టితో పూడ్చి రోడ్డును సరి చేశామన్నారు. ప్రస్తుతం వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో అట్టి రోడ్డు కూడా పూర్తిగా దెబ్బ తింటుందని,వ్యవసాయానికి పేరు గాంచిన అజ్జకోలు గ్రామానికి బీటీ లేకపోవడం వల్ల ప్రజలు సైతం అవేదన చెందుతున్నారన్నారు. అధికారులు చొరవ చూపి అందరి శ్రేయస్సు కోసం ఎర్రగట్టు నుండి అజ్జకోలు గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కుర్వ విష్ణు,షేక్ అశోక్,మొగిలి,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## 56 సీసీ కెమెరాలను ఏర్పాటు..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** కొత్తపేట డివిజన్ న్యూ మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో భద్రత నిఘా పెంచుకోవడానికి నూతన 56 సీసీ కెమెరాలను కమ్యూనిటీ హాల్లో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ స్థానిక కార్పొరేటర్లు నాయికోటి పవన్ కుమార్ రంగ నరసింహ గుప్తా, ఎస్ఐ భద్రయ పాల్గొని వారి చేతుల మీదుగా సీసీటీవీ కెమెరాస్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలలో అనేకమైనటువంటి దొంగతనాలు, చైన్ స్నాచింగ్ అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అరికట్టవచ్చని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నిరంకి రవి, అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్,రవి కేశవ్, మహేష్, శ్రీనివాస్,సత్తయ్య, సుజాత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### పాకిస్థాన్ కోరితే కాల్పుల విరమణకు అంగీకరించారు...

## కానీ మేం కోరితే...! : మావోయిస్టుల లేఖ

ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లోని నారాయణ్‌పూర్ సమీపంలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో తమకు చెందిన 28 మంది సభ్యులు మరణించారని మావోయిస్టు వర్గాలు ప్రకటించాయి. మరణించిన వారిలో కీలక నేత బసవరాజు అలియాస్ కేశవరావు కూడా ఉన్నట్లు తెలిపింది. ఈ ఘటనకు సంబంధించి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప పేరుతో మావోయిస్టులు ఒక లేఖను విడుదల చేశారు.ఈ లేఖలో, ఎన్‌కౌంటర్‌లో ప్రభుత్వం ప్రకటించిన దానికంటే ఒకరు ఎక్కువగా మరణించారని పేర్కొన్నారు. భద్రతా బలగాలతో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు ప్రభుత్వం వెల్లడించిందని, అయితే మరో మృతదేహాన్ని తాము స్వాధీనం చేసుకున్నామని మావోయిస్టులు తెలిపారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 28కి చేరిందని వారు వివరించారు.అదే సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై మావోయిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాకిస్థాన్ కోరితే కాల్పుల విరమణకు అంగీకరించే కేంద్రం, తాము చర్చల కోసం విజ్ఞప్తి చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. తమ శాంతి ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని లేఖలో విమర్శించారు.

## బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ పోట్రు ని కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్దిదారుల సమస్యలపై కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసి లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం శ్రీశైలం గౌడ్ తో పాటు వచ్చిన బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పేద ప్రజలపై ఆగహిత్యాన్ని చాలాయిస్తే సహించబోనని..మీరు అధైర్యపడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో గత సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి లబ్ధిదారుల నుండి ప్రతి నెల మేంటెనెన్స్ పేరిట ఒక్కొక్క ప్లాటు నుండి 1000/- రూపాయలు అలాగే సభ్యత్వం కొరకు 1100/-రూపాయలు వసులు చేయడాన్ని ఖండించారు.16/05/2025 రోజున బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లను సందర్శించి అక్కడ జరుగుతున్న అవకతవకలను తెలుసుకోని సమస్యలపై అరతీశానన్నారు.లబ్ధిదారుల ఆరోపణ మేరకు బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో నెలకొన్న సమస్యలపై మరియు నూతన సొసైటీ ఏర్పాటు కొరకు మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.780 లబ్ధిదారుల కుటుంబల నుండి మైంటెనెన్స్ 1000/- ,సభ్యత్వానికి 1100/-,షేటర్స్ కిరాయి, అడ్వాన్స్, కరెంట్ బిల్ పేరిట జరిగిన అవకతవకలపై విచారణ జరుపాలని కలెక్టర్ తో కోరారు.ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, మహిళసంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల వాటా కోసం ధైర్యంగా పోరాడుదాం..

## బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్..

### జిల్లేడు చౌదర్ గూడ మండలంలోని తుమ్మల పల్లి గ్రామంలో బీసీ సేన మహిళా కమిటీ ఏర్పాటు..

### బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళ గ్రామ కమిటీల ఎన్నిక..

### అధ్యక్షురాలుగా చాకలి భారతమ్మకు నియామక పత్రాన్ని అందజేసిన జయ శ్రీకాంత్..



**ప్రజావినికిడి,(జిల్లేడు):**విద్య ఉపాధి రాజకీయ ఆర్థిక రంగాల్లో బీసీల వాటా దక్కేందుకు ధైర్యంగా పోరాటాలకు ముందడుగు వేయాలని బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడా మండలంలోని తుమ్మల పల్లి గ్రామంలో కమిటీ వేయడం జరిగింది. ఉపాధ్యక్షురాలు బంగారు నర్సమ్మ ప్రధాన కార్యదర్శి మారుగారు పద్మమ్మ కార్యదర్శి మారుగారు మమత కోశాధికారిగా బంగారు బాలమణిలను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బాధ్యత వహించి ప్యాట జయ శ్రీకాంత్. మాట్లాడుత భర్త కృష్ణన్న బాటలో నడుస్తూ ప్రతి గ్రామ గ్రామాన మహిళలందరూ చైతన్యం కావాలని గ్రామాలలో 40 నుండి 60 శాతం మన బీసీలే ఉన్నారు.కానీ మన బీసీలకు సరైన న్యాయం జరగట్లేదు కాబట్టి మహిళలందరూ ఏకమై మన హక్కుల కోసం పోరాడాలని కృష్ణ న్న పిలుపుమేరకు గ్రామ కమిటీలు వేయడం జరుగుతుంది కనుక మనమందరం ఏకమై ముందుకు వచ్చి హక్కుల కోసం పోరాడాలని నా వంతు ప్రయత్నంగా ప్రతి గ్రామాన్ని వదలకుండా ప్రతిరోజు గ్రామాలు తిరుగుతూ కమిటీలు వేస్తూ నా వంతు బాధ్యత అనుకుని మన హక్కుల కోసం కలిసి పోరాడుదాం అని మన మహిళలందరి తరపున నేను మీకు అందుబాటులో ఉండి మీరు పిలిస్తే పలుకుతా అని మాట ఇస్తున్నాను మనకు రావాల్సిన వాటా సాధించుకోవాలన్నా ఆడ మగ అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ధైర్యంగా ముందుకు రావాలని పోరాడాలని అప్పుడే సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి చెన్న బాల్ రాజు ప్యాటశ్రీకాంత్ గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పైపు లైన్ సమస్యను పరిశీలించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్..కార్పొరేటర్ పవన్..



**ప్రజావినికిడి,(కొత్తపేట):** సోమవారం రోజు కొత్తపేట డివిజన్ అలాగే ఆర్కేపురం డివిజన్ మీదుగా ఎల్బీనగర్ నుంచి అల్కాపురి జంక్షన్ వరకు వేస్తున్నటువంటి పైపు లైన్ సమస్యను పరిశీలించడానికి ఎల్బీనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, స్థానిక కార్పొరేటర్లు నాయికోటి పవన్ కుమార్ రాధా ధీరజ్ రెడ్డి పైప్ లైన్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా అల్కాపురి జంక్షన్ నుంచి స్ట్రామ్ వాటర్ పైప్ లైన్ మూసి వరకు సరైనటువంటి అవుట్ లెట్ లైన్ లేదని వాటిని సరిగ్గా పరిశీలించి అల్కాపురి జంక్షన్ నుంచి మూసి వరకు పైపు లైన్ కలపాలని కార్పొరేటర్లు జోనల్ కమిషనర్ కు తెలియజేశారు.లేనిచో భారీ వర్షాలు కురిసినపుడు న్యూ నాగోల్,సమితపురి కాలనీ అంత జలమయం అవుతుందని వారికి తెలియజేశారు. ఎల్బీనగర్ నుంచి కొత్తపేట మూసి వరకు అవుట్ లెట్ పైప్ లైన్ 40 కోట్ల రూపాయలతో జిహెచ్ఎంసి జలమండలి ఆధ్వర్యంలో అంచనాలు వేయించి అవుట్ లెట్ ఏర్పాటు చేయించాలని కోరారు, దానివల్ల కాలనీలలో మళ్లీ వరద నీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వతమైన పరిష్కారం లభిస్తుందని జోనల్ కమిషనర్ కు తెలియజేశారు.వారు వెంటనే స్పందించి స్ట్రాం వాటర్ పైప్ లైన్ అవుట్ లెట్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మూసి వరకు అయ్యే అవుట్లెట్ అంచనాలను వేయిస్తామని జోనల్ కమిషనర్ తెలియజేశారు.ఈ పర్యటనతో జిహెచ్ఎంసి అధికారులు, జలమండలి అధికారులు,కాలనీ వాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకానికి, నాణ్యమైన సేవలకు చిరునామా

# హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ & హాస్పిటల్..

### సంస్థపై ఇటీవల వచ్చిన ఆరోపణలను ఖండించిన హెచ్.కె పీఎంసీ ప్రతినిధులు..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

చర్మ సంబంధిత సమస్యల పరిష్కారానికి హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ %డ% హాస్పిటల్ – హెచ్.కె పీఎంసీ సరైన ఎంపికగా నిలుస్తోంది. అత్యుత్తమ సేవలను అందిస్తూ నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. అనుభవజ్ఞులైన నిపుణులు.. అత్యాధునిక సదుపాయాలు హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ %డ% హాస్పిటల్ సొంతం..! తెలంగాణలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోనూ ప్రస్తుతం ఇది విస్తరించింది.ఈ వివరాలను హెచ్.కె ఫార్మా %డ% కాస్మోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు కార్తీక్ పూత, హర్షిత అజ్మీరా నాయక్ (హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ %డ% హాస్పిటల్) వెల్లడించారు.అలాగే ఇటీవల కాలంలో ఈ సంస్థపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను వారు ఖండించారు.ఈ మేరకు హైదరాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించారు.హై కోర్టు అడ్వకేట్ ఎన్. నాగూర్ బాబు ఇందులో పాల్గొన్నారు.

కాగా,స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ టెక్నాలజీతో పాటు నిష్ణాతులైన డెర్మటాలజిస్టులు, అసిస్టెంట్ డాక్టర్లు, నైపుణ్యం కలిగిన నర్సులు,సాంకేతిక నిపుణులు హెచ్.కె పర్మినెంట్ మేకప్ క్లినిక్ లో అందుబాటులో ఉన్నారు.ప్రతినిత్యం ఎంతో మందికి వారంతా అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. పేషెంట్ల భద్రతతో పాటు క్వాలిటీకి హెచ్.కె పీఎంసీకి అధిక ప్రాధాన్యమిస్తోంది. అలాగే కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత, నిబద్ధతను చూపిస్తోంది.

ఇంత నిజాయితీగా వ్యవహరిస్తున్న హెచ్.కె పీఎంసీపై ఇటీవలి కాలంలో కొంత మంది అక్కసు వెళ్లగక్కుతున్నారు. సంస్థ ఎదుగుదలను జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు.అయితే ఇలాంటి వాటిని ఏ మాత్రం ఉపేక్షించని హెచ్.కె పీఎంసీ..అసలు నిజాలు ఏంటో మీడియా సమావేశంలో కుండబద్దలు కొట్టింది. తమ విశ్వసనీయతకు భంగం కలిగిస్తున్న వారి తీరును సంస్థ డైరెక్టర్లు కార్తీక్ పూత,హర్షిత అజ్మీరా నాయక్ ఎండగట్టారు. అంతేకాదు హెచ్.కె పీఎంసీలో పని చేసే డెర్మటాలజిస్టులు, అసిస్టెంట్ డాక్టర్లు, నైపుణ్యం కలిగిన నర్సులు,సాంకేతిక నిపుణులు పరిచయం చేసి..వారి సర్టిఫికేషన్లను కూడా చూపించారు.దీంతో పాటు పర్మినెంట్ మేకప్ టెక్నాలజీ %డ% ట్రీట్ మెంట్ లో వచ్చిన తాజా మార్పుల గురించి తెలియజేశారు.అలాగే,సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ప్రజలెవరూ నమ్మవద్దని వారు కోరారు.అవన్నీ పుకార్లేనని స్పష్టం చేశారు.ట్రీట్ మెంట్ తీసుకోవాలనుకేవాళ్లు తమ క్లినిక్ ను సందర్శించి..పూర్తి వివరాలను ముందుగానే తెలుసుకోవచ్చని చెప్పారు.ఆ తర్వాతే చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు.ఇది హెచ్.కె పీఎంసీ అనుసరిస్తున్న పారదర్శక విధానాన్ని, పేషెంట్లకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తుంది.

# ఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసిన
# భారత సైనికులకు సెల్యూట్..

**ప్రపంచ దేశాలకు భారత శక్తిసామర్థ్యాలను చాటి చెప్పిన ఇండియన్ ఆర్మీ.. -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

**షాద్ నగర్ పట్టణం లో నిర్వహించబోయే తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి..అందే బాబయ్య..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** భారత ప్రధాని మోడీ సమర్థ నాయకత్వములో ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు వందనం తెలుపుతు 28 మే బుధవారం నాడు షాద్ నగర్ పట్టణం లో నిర్వహించబోయే తిరంగా ర్యాలీ కి సంబంధించిన ప్రిపరేషన్ మీటింగ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి అందే బాబయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్యం అతిధి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వెంకటేష్ గుప్త, ప్యాట అశోక్,వంశీ కృష్ణ,మల్చలం మురళి,ఇసునాతి శ్రీనివాస్,మోటే శ్రీను,పట్టణ అధ్యక్షులు హరి భూషణ్,పిట్టల సురేష్,రాధికా,లక్ష్మీకాంత్ రెడ్డి,మహేందర్ రెడ్డి,ఎదిర రాజు,రణధీర్ గౌడ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసిన భారత సైనికులకు అభినందనలు తెలుపుతూ 28 నాడు షాద్ నగర్ లో జరగబోయే తిరంగా ర్యాలీ లో పార్టీలకు మతాలకు అతీతంగా పెద్ద సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని,సైనికులకు ఆత్మ స్థర్యాన్ని నింపాలని అన్నారు.పహల్గామ్ దాడికి దీటైనా చర్యగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారత సైన్యం పాక్ లోని ఉగ్రవాదుల 9 స్థావరాలపై దాడి చేసి, చాలా మంది ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు.వీర వనితలు పుట్టిన నేల భారతదేశం అని, ఆపరేషన్ సింధూర్ లో తొలిసారి ఆర్మీ మహిళలు పాల్గొని త్రివిద దళాల సాక్షిగా మిస్సైళ్ల రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టారని అన్నారు.ఇప్పటికైనా భారత్ పై పాక్ తీవ్రవాద దాడులను ఆపాలని అన్నారు.భారత్ మిస్సైల్ల ముందు పాకిస్తాన్ అమెరికా చైనా మిస్సైళ్లు పని చేయలేదని,భారత్ శక్తి వంత మైన దేశంగా నిలిచించని అన్నారు.ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ విజయవంతం ప్రపంచానికి భారత్ శక్తి సామర్థ్యాలు ఎంత గొప్పవని తెలిసిందని,అదే కాకుండా శత్రు దేశాల మిస్సైల్ అన్ని రకాల దాడులను భరత్ సమర్తవంతముగా తిప్పి కొట్టి ప్రపంచానికి మన శాస్త్ర సాంకేతిక ఆయుధాల శక్తిని చూపిందని దేశమంత ఒక్కటి గా ఐక్యత ప్రదర్శిందని అన్నారు.28నాడు షాద్ నగర్ పట్టణం లో అంబెద్కర్ విగ్రహం నుండి శివాజి విగ్రహం వరకు ర్యాలీ ఉంటుంది.అదేవిదంగా తిరిగి అంబెద్కర్ విగ్రహం వద్ద సభ ఉంటుంది ఇందులో భాగంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జె నర్సింహా బోయ కుర్మయ్య,రొళ్ళు రఘురామ్ గౌడ్,బోయ శంకర్,కంచుకోట నర్సింలు,మహేష్ ,మిద్దె గణేష్ హన్మంత్ శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో "మన కీ బాత్" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహణ..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):మే25**
గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ122వ "మన కీ బాత్" కార్యక్రమం సోమవారంరోజు ఉదయం 11 గంటలకు షాద్ నగర్ పట్టణంలో ఉత్సాహభరితంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం షాద్ నగర్ మున్సిపల్ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ శ్రీ అందె బాబయ్య ముఖ్యఅతిథిగా హాజరై,ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాని మోదీ ఈ ప్రసంగంలో పలు జాతీయ ప్రాధాన్యత గల అంశాలపై అభిప్రాయాలు వెలిబుచ్చారు. ముఖ్యంగా:డ్రోన్ డిడీలు: వ్యవసాయ రంగంలో మహిళల వినూత్న పాత్రను ఆయన ప్రస్తావించారు.డ్రోన్ సాంకేతికతను వాడుతూ మహిళలు వ్యవసాయాన్ని



ఆధునికీకరించడాన్ని ప్రధానమంత్రి ప్రశంసించారు. ఆపరేషన్ సింధూర్: "మేడ్ ఇన్ ఇండియా" సాంకేతికతల విజయం మరియు భారత రక్షణ రంగంలో దాని ప్రాముఖ్యతను వివరించారు.మహిళా భాగస్వామ్యం: రాజకీయాలు, ఉద్యోగాల్లో మహిళల పాత్రను పెంపొందించేందుకు చర్యలు అవసరమని పేర్కొన్నారు.అహిల్యాబాయి హోల్కర్ జయంతి: భోపాల్‌లో జరిగిన మహిళల మహాసభను అభినందించారు.యువతకు ప్రేరణ: యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాల అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమం భాజపా కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రజలు దేశ అభివృద్ధిపై ప్రధానమంత్రి దృక్కోణాన్ని సమగ్రంగా గ్రహించగలిగారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్చలం మురళి, జంబుల నర్సింహులు, బోయ కురుమయ్య, పసుపుల ప్రశాంత్, నందిగామ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహంగా వీక్షించారు.

## పేదలకు న్యాయం చేస్తు న్న ప్రభుత్వం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):**
రాష్ట్రంలోని పేదలకు ప్రభుత్వం అనేక అనేక పథకాలను ప్రవేశపెట్టి ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో మంజూరు అయిన 238 ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు నాయనా సోమవారం కోకాపేటలో మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కష్టసుఖాలు తెలిసినవారని వారికి అవసరమైన అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వ పథకాలను అందుకున్న వారు వాటిని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆయన సూచించారు.పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ 500000 ఉచితంగా ఇవ్వడం చరిత్రలోనే మొదటిసారి అని వాటిని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో అధికారులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని





వారికి సహకరించి అన్ని వార్డులను అభివృద్ధి చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని నాయకులకు ఆయన సూచించారు. పనిచేస్తున్న అధికారులను తప్పు పట్టడం మంచి పద్ధతి కాదన్నారు.ఇందిరమ్మ గృహాలు రానివారు ఇంకా ఎవరైనా ఉంటే రాబోయే రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని వారందరికీ మంజూరు అయ్యేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అశోక్ యాదవ్ లతోపాటు మాజీ కౌన్సిలర్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ఆలోచించండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. - ఎన్ కౌంటర్ మృతురాలు విజయలక్ష్మి శవాన్ని అప్పగించండి..**

**కేంద్ర,ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పోలీసు మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో మృతి చెందిన షాద్ నగర్ నియోజకవర్గ కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి అలియాస్ భూమిక మృతదేహాన్ని అక్కడి ప్రభుత్వం మానవతా దృక్పథంతో వారి తల్లిదండ్రులకు బంధువులకు అప్పజెప్పాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో తమ నియోజకవర్గానికి చెందిన విజయలక్ష్మి మృత్యుపాలైందని తమ ప్రాంతానికి చెందిన సాయిలు గౌడ్ తదితర బంధువులు శవం కోసం ఎదురుచూస్తున్నట్లు వస్తున్న సమాచారం తెలుసుకోవడం జరిగిందని అయితే అక్కడి ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచన చేసి శవాలను కన్నవారికి అప్పగించాలని తెలిపారు. చివరిసారిగా హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు చేసుకునే విధంగా అక్కడి ప్రభుత్వం అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని సైతం మీడియా ద్వారా కోరారు.నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప శాంతిభద్రతల అంశంగా పరిగణించదని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ప్రకటించారని,దీనిని సామాజిక అంశంగా పరిగణించి మృతుల బంధువులకు శవాన్ని అప్పగించాలని కోరారు.తమ నియోజకవర్గానికి చెందిన యువతి మావోయిస్టు విజయలక్ష్మి చతిస్గడ్ రాష్ట్రంలో జరిగిన ఎన్కౌంటర్లో మృత్యుపాలైందని ఈ విషయం తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యానని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు.శవం అప్పగింత కోసం రాష్ట్ర



ప్రభుత్వం దృష్టికి కూడా తాను స్వయంగా మాట్లాడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఏది ఏమైనా ఈ సంఘటన విచారకరమని యువత ఎన్నో చదువులు చదువుకొని హింసా మార్గంలో నడవవద్దని వాటి ఫలితాలు బాధాకరంగా ఉంటాయని ఏ పోరాటమైన ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ సూచించారు. విజయలక్ష్మి శవాన్ని కన్నవారికి అప్పజెప్పి చివరి చూపు బంధువులు చూసుకునే విధంగా అవకాశం కల్పించాలని తాను చతిస్ ఘడ్ ప్రభుత్వానికి అదేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది : సుదీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
నాగోల్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కు చెందిన సుధీర్ కీళ్ల నొప్పులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,70,000(ఒక లక్ష డెబైవేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.



బాధిత తండ్రి మాలకొండయ్య కు 1,70,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

## అర్హులందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఇందిరమ్మ ఇల్లు కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలో విడుదలవారీగా నిరుపేదలు అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల,కాశీ రెడ్డి గూడ,కడియాల గుట తండా లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బన్సీ లాల్, ఎంపిఓ జయంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరోజ,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,నాగయ్య గౌడ్,శేఖర్ గౌడ్,అర్జున్ రాజు నాయక్,లక్మన్, నర్సింలు పరిశురాం, జగన్,అంజయ్య, చింటూ,రాజు,మల్లేష్, రాజు గౌడ్, మల్లేశ్,రాఘవేందర్ రెడ్డిమాధవ రెడ్డి,శివ కుమర్,లింగం,దర్శన్ గౌడ్,ఆంజనేయులు, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం జూనియర్ కళాశాల నిర్మాణానికి 11.0 లక్షలు విరాళం అందించిన దేవశ్రీ ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ఫరూఖ్ నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో ఉన్న దేవిశ్రీ ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ గోయంకా గారు 11.0 లక్షల రూపాయల విరాళాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి అందించారు.ఈ సందర్భంగా కంపెనీ యాజమాని ప్రకాష్ గోయంకా గారు మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలో చవివే పేద పిల్లలకు ఉజ్వల భవిష్యత్తుకై నాణ్యమైన విద్య అందించాలానే ఉద్దేశ్యంతో కళాశాల నిర్మించడం గొప్ప విషయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోముల బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు పరిశీలించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్ ):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో దాతల సహకారం తో నూతనంగా నిర్మింసున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ నటరాజ్,నేతలు చెంది తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వం,శ్రీకాంత రెడ్డి, బలరాజ్ గౌడ్, ముబారక్ అలీ ఖాన్, కొమ్ము కృష్ణ, నర్సింహులు,శ్రీనివాస్, రవితేజ, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# హైదరాబాద్‌లో జియోస్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ రీజనల్ రోడ్‌షో..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** హైదరాబాద్‌లో జియోస్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ తమ తొలి దశ రీజనల్ రోడ్‌షోను ఘనంగా నిర్వహించింది. ప్రాంతీయ కంటెంట్ ప్రభావాన్ని వివరిస్తూ, బ్రాండ్లకు టీవీ,డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రాచుర్యం పెంచే దిశగా నెట్‌వర్క్ కల్పిస్తున్న అవకాశాలను ఈ కార్యక్రమం చాటిచెప్పింది.స్టార్ మా జియోహాట్‌స్టార్ వంటి ప్లాట్‌ఫామ్స్‌కి తెలుగు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణను హైలైట్ చేస్తూ,జియోస్టార్ హెడ్ అజిత్ వర్గీస్ మాట్లాడుతూ,"స్థానిక సంస్కృతులపై దృష్టితో ఆకట్టుకునే స్టోరీలు రూపొందిస్తున్నాం" అన్నారు.శ్రీముఖి, అవినాష్,ప్రభాకర్, ఆమని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలుగు మార్కెట్లో 90 శాతం మంది ప్రేక్షకులను చేరుకుంటున్న జియోస్టార్ పథకాలు, ప్రైమ్ టైమ్ కంటెంట్, రాబోయే'కుక్ విత్ జాతిరత్నాలు'వంటి షోలు దక్షిణాది టీవీ మార్కెట్‌లో దృష్టినిపెట్టిస్తున్నాయి. గ్రామీణ-పట్టణ ప్రాంతాల్లో కూడా వీవిధ్యాత్మక కంటెంట్ ద్వారా బ్రాండ్లకు వినూత్న అవకాశాలు అందిస్తున్నామని సంస్థ తెలిపింది.

# తొలకరి పులకరింపు



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** వేసవికాలంలో రోహిణి కార్తకు ముందుగానే అనంతగిరి మండలంలో తొలకరి చినుకులు కురుస్తున్నాయి ఖరీఫ్ పంటల సాగుకు అనుకూల వాతావరణం నెలకొన్నది బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలం అంతట వర్షం కురిసింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు రాష్ట్రం వైపు విస్తరిస్తున్నాయని వాతావరణం శాఖ అధికారులు చెబుతున్నారు. చాలా ఏళ్ల తర్వాత ఖరీఫ్ పంటల సాగుకు ముందుగా అనుకూలం పరిస్థితులు నెలకొంటున్నాయి. రైతులు విత్తనాల కోసం మండలంలో పరువులు తీస్తున్నారు.

# తెలుగు వర్సిటీ కోర్సులకు అడ్మిషన్లు

## నోటిఫికేషన్ విడుదల చేసిన వర్సిటీ

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ- 2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం - చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అ÷-లపై చేసుకోవచ్చు. ఒక వేళ గడువులోపు పూర్తి చేయని వారు ఆసల్య రుసుముతో జూన్ 30 వరకు అ÷-లపై చేసుకోవచ్చునని అధికారులు సూచించారు. తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే అభ్యర్థులు ఏదేని డిగ్రీ, ఎంఏ, పి.జి.డిఎ÷-లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాం కోర్సుల అర్హత కలిగి ఉండాలి. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

# విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో ఎన్‌పీడీసీఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో నరేష్ సతీమణికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందచేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యమైందన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యమైందని అన్నారు.ప్రమాద బీమా, కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు, మానవీయ కోణానికి అద్దం పడుతుందని చెప్పారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుందని చెప్పారు . విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అతిరథుల సమక్షంలో ఘనంగా జరిగిన

# భావయామి పుస్తక ఆవిష్కరణ..!!

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

సీతాయణం చిత్ర దర్శకుడు ప్రభాకర్ ఆరిపాక రచించిన కథల సంపుటి భావయామి పుస్తక ఆవిష్కరణోత్సవం హైదరాబాద్ ప్రసాద్ ఫిలిం ల్యాబ్ లో ఘనంగా జరిగింది. దర్శకుడు వైవిఎస్ చౌదరి,దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్ నటులు అజయ్ ఘోష్,గుండు సుదర్శన్,గేయ రచయిత సురేంద్ర కృష్ణ, డియర్ కామ్రేడ్ దర్శకుడు భరత్ కమ్మ, ప్రముఖ కథా రచయిత మహమ్మద్ ఖదీర్ బాబు,సీనియర్ నిర్మాత వేమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ ఆవిష్కరణ సభకు ప్రముఖ నటుడు, రచయిత డా.తనికెళ్ల భరణి ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.




ఈ సందర్భంగా తనికెళ్ల భరణిమాట్లాడుతూ,

ఒకప్పుడు రచయితలు తమ పుస్తకం తామే రాసుకుని వాళ్లే ప్రింట్ చేసుకుని వాళ్లే అమ్ముకునే స్థితి నుంచి ఈరోజు పుస్తకం సింహాసనంపై కూర్చుని రచయిత గర్వపడే విధంగా పాఠకుల ముందుకు పుస్తకాన్ని తీసుకొచ్చిన ఘనత పబ్లికేషన్ సంస్థలదేనన్నారు. ఇలాంటి అద్భుతాలు అన్వీక్షికి వంటి సంస్థలు రావడం వల్లే సాధ్యమైందన్నారు. పాఠకులు, రచయితలు ఇటీవల కాలం లో బాగా పెరిగారని కొత్త రచయితల రాక వలన లక్షల్లో పుస్తకాలు అమ్ముడుపోయే విధంగా అద్భుతాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడే విడుదలైన భావయామి పుస్తకం లో మంచి కథలు ఉన్నాయని రచయితను అభినందించారు.

దర్శకుడు వైవీఎస్ చౌదరి మాట్లాడుతూ, పుస్తకం రాసి ఆవిష్కరణ చేసిన రచయిత ప్రభాకర్ చేసిన సాహసం చాలా గొప్పదన్నారు.ఒక్కో రచయిత కు ఒక్కో శైలి ఉంటుందని ప్రపంచంలో ఎవరికి ఎవరూ పోటీ కాదని ఎవరి వైవిధ్యం వారిదే అన్నారు.రచయిత అయితే రాస్తూ ఉండాలని దర్శకుడు అయితే తీస్తూ ఉండాలని త్వరలో ప్రభాకర్ దర్శకుడుగా సక్సెస్ సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఆన్లైన్ లో పుస్తకాన్ని కొనుక్కోవడానికి అమెజాన్ సేల్స్ వైవిఎస్ చౌదరి ఆవిష్కరించారు.

నటుడు అజయ్ ఘోష్ మాట్లాడుతూ, పుస్తకాలు మన ఆలోచనలకు మరో లోకానికి తీసుకెళ్తాయని అలాంటి పుస్తకాలు చదవడం వలనే తన ఆలోచన ధోరణి మారిందని అన్నారు. సమాజాన్ని పరిశీలించకుండా.. ప్రకృతిని అర్థం చేసుకోకుండా.. మనిషిని చదవకుండా.. ఎవరూ రచయిత దర్శకులు నటులు కాలేరని చెప్పారు.రచయిత ప్రభాకర్ ఆరిపాకతో గడిపిన కాలం ఒక పుస్తకం తో మాట్లాడినట్లు ఉంటుందన్నారు.అన్ని అంశాలపై పరిపూర్ణ అవగాహన కలిగిన ఈ రచయిత అలాంటి కథలనే మనకందించాడని చెప్పారు.

నటుడు గుండు సుదర్శన్ మాట్లాడుతూ, మనలో పుట్టి మనదైన కథలైతే పాఠకుల మది లో పది కాలాలపాటు పదిలంగా ఉంటాయని అలాంటి కోవలోనే ప్రభాకర్ రాసిన భావయామి లోని ప్రతి కథ లోను ఉంటాయన్నారు. అన్వీక్షికి వారు ప్రచురించిన పుస్తకాల్లో ఒక స్టాండర్డ్ ఉంటుందని వారు అందించిన ప్రతి పుస్తకం కొనుక్కోవాలి అనిపించేలా ఉంటుందని ఆయన అన్నారు.దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ,ప్రభాకర్ రాసిన కథలు విభిన్న శైలి తో ప్రతి ఒక్క పాఠకుడికి అలరిస్తాయన్నారు. ఆయన కలల నుండి మరిన్ని మంచి కథలు రావాలని ఆకాంక్షించారు పుస్తకాన్ని విడుదల చేసిన అన్వీక్షికి వారిని ఈ సందర్భంగా అభినందించారు.ఈ పుస్తకావిష్కరణ సభలో రచయిత మహమ్మద్ ఖదీర్ బాబు సీనియర్ నిర్మాత వేమూరి సత్యనారాయణ పాటల రచయిత సురేంద్ర కృష్ణ దర్శకుడు భరత్ కమ్మ, ఆర్ట్ డైరెక్టర్ డౌలూరి నారాయణ,రచయిత ప్రభాకర్ ఆరిపాక అన్వీక్షికి పబ్లికేషన్స్ మహి బెజవాడ, వెంకట సిద్ధారెడ్డి,శివ మల్లాల,ప్రముఖ ఏంకర్ అంజలి తదితరులు పాల్గొన్న ఈ సభకు కృష్ణవేణి శఠకోపన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# కలలో కూడా అనుకోలేదు

# ఇందిరమ్మ ఇల్లు వస్తుందని..

### సిఎం ని తీసుకొని మీరు రావాలి మా గృహ ప్రవేశానికి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ముఖాముఖి..

### లబ్దిదారులే నిర్మాణకర్తలు.. -ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**



ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. 10 -15 సంవత్సరాల నుంచి గుడిసెలు, రేకుల షెడ్డుల్లోనే ఉంటున్నాం.పిల్లలు పెద్ద అవుతున్నారు. సరిపోవడం లేదు. ఉన్నదాంట్లోనే సర్ధుకుంటున్నాం. ఎన్నో ఏండ్ల నుంచి కిరాయి ఇంట్లో ఉంటున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.స్లాబ్ వేసుకున్నాం.నాలుగు లక్షల రూపాయిలు ఇచ్చారు. కొద్దిరోజుల్లో ఇంటి పనులు పూర్తిచేసుకుంటాం. మా గృహ ప్రవేశానికి సిఎం రేవంత్ రెడ్డి సార్‌ను తీసుకొని మీరు రావాలి మీరు వస్తే జొన్న రొట్టెలు పెడతాం యాటను కూడా కోస్తాం..రేవంత్ రెడ్డి సార్ మీరందరరూ తినే సన్నబియ్యం మాకు కూడా ఇస్తుండు.ఆ బియ్యంతో భోజనం పెడతాం." "ఇది రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల మనోగతం"

సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయం నుంచి ఇందిరమ్మ లబ్దిదారులతో రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గంటన్నర పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

**ఇందిరమ్మ లబ్దిదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్దిదారుల వ్యక్తం చేసిన మనోగతం..**

**ఖమ్మం జిల్లా- ఉమ**

ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.చాలా సంతోషంగా ఉంది. బేస్‌మెంట్,గోడలకు ఇప్పటి వరకు రూ.2 లక్షలు ఇచ్చారు.స్లాబ్ కూడా వేశాము. సొంత ఇల్లు ఉండాలన్న మా కోరికను రేవంత్ రెడ్డి సార్ తీర్చారు.

**లక్ష్మి- కొడంగల్ బొమ్మరాస్ పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం**

ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డాం. రేవంత్ రెడ్డి ఇల్లిచ్చిండు.మీరు డబ్బులిస్తున్నారు. ఇవాళ కూడా స్లాబ్‌కు రూ.2లక్షలు వచ్చినయ్.రేవంత్‌రెడ్డి సార్ ను తీసుకొని మీరు గృహ ప్రవేశానికి రావాలి సార్. యాటను కోస్తా,సిఎం సార్ ఇస్తున్న సన్నబియ్యంతో భోజనం పెడ్తా. తప్పకుండా రావాలి సార్

**సుభావతి-నిర్మల్ జిల్లా**

కలలో కూడా ఇల్లు వస్తుందనుకోలేదు. ఇద్దరు పిల్లలు.ఆడపిల్లను లా చదివిస్తున్నా.మగ పిల్లాడ్ని బిటెక్ చదివిస్తున్నా. గుడిసెలో ఉంటున్నాం. ఆ రేవంత్ రెడ్డి సార్ దేవుడిలా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిండు. ఆ ఇంటికి మీరు వచ్చి రిబ్బన్ కట్ చేయాలి.

**లబ్దిదారులే నిర్మాణకర్తలు**
**ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు**

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు చురుకుగా సాగుతున్నాయని త్వరలో గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటారని పేదింటి ఆడపడుచుల ఆహ్వానాన్ని స్వీకరించి వీలైన చోట్ల గృహ ప్రవేశానికి వెళ్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ఈనెల 19వ తేదీ నుంచి ఈ వారానికి సంబంధించి లబ్దిదారులకు 14.44 కోట్ల రూపాయిలను ఈ సందర్భంగా విడుదల చేశారు.ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు ఇందులో 7,824 ఇండ్లు బేస్‌మెంట్,895 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 64 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.



గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్దిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్దిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం

రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయిన 5,682 ఇండ్లకు లక్ష చొప్పున రూ.56.82 కోట్లు,గోడలు పూర్తి అయిన 497 ఇండ్లకు రూ. 2లక్షల చొప్పున రూ.9.94 కోట్లు,స్లాబు పూర్తయిన 33 ఇండ్లకు 4లక్షల చొప్పున రూ.1.32 కోట్లు విడుదల చేశామన్నారు. మొత్తంగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.68.08 కోట్లు అందజేశామని తెలిపారు.గత సోమవారం మే 19 తేదీనాటికి బేస్మెంట్ పూర్తయిన 5140 ఇండ్లకు రూ.51.40 కోట్లు అందజేశామని, ఈరోజున 1072 ఇండ్లకు రూ.10.72 కోట్లు విడుదల చేశామన్నారు.దీంతో ఇంతవరకు బేస్మెంట్ పూర్తయిన 6212 ఇండ్లకు రూ.62.12 కోట్ల రూపాయిలను లబ్దిదారులకు అందజేశామన్నారు.

గోడలు పూర్తయిన ఇండ్లకు సంబంధించి గత సోమవారం వరకు 224 ఇండ్లకు రూ.2.24 కోట్లు విడుదల చేయగా ఈరోజు 306 ఇండ్లకు రూ. 3.06 కోట్లు విడుదల చేశామన్నారు.

స్లాబులు పూర్తయిన 33 ఇండ్లకు ఈ రోజునచ రూ. 0.66 కోట్లు విడుదల చేశామని తెలిపారు.

ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వం యొక్క పర్యవేక్షణ ఉంటుందేతప్ప నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదు.లబ్దిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా,600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్దిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్దిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.



# సవాళ్ల మధ్య కళావతి ప్రయాణం!

కీర్తి సురేష్ అలియాస్ కళావతి జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఇప్పుడు తెలుగు, హిందీ, తమిళ్ అంటూ మూడు భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. అదనంగా బాలీవుడ్ లో వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. కెరీర్ ఆరంభంలో విధించుకున్న నియమ నిబంధలను పక్కనబెట్టి పని చేస్తోంది. గ్లామర్ కం రొమాంటిక్ పాత్రలకు సైతం సై అంటోంది. ఇండస్ట్రీ తన నుంచి ఏ కోరుకుంటుందో వంద శాతం అదే ఇవ్వడానికి తన వంతు ప్రయత్నం చేస్తోంది.వివాహం తర్వాత ఎన్నో మార్పులు చేసింది. భర్త నుంచి అన్నిరకాలుగా మద్దతు లభిస్తోంది. దీంతో కీర్తి కెరీర్ లో మరింతగా ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి అన్ని రకాలు ప్రయత్నాలు చేస్తోంది. రేయింబవళ్లు షూటింగ్ ల్లో పాల్గొంటుంది. హైదరాబాద్ టూ ముంబై, చెన్నై అంటూ పరుగులు తీస్తోంది. అవసరమైతే రెండు షిఫ్టులు పనిచేస్తోంది. తాజాగా ఈ ప్రయాణాన్ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ఒకేసారి మూడు భాషల్లో పనిచేయడం అన్నది ఎంతో సవాల్ తో కూడుకున్న పనిగా పేర్కొంది. అయినా నచ్చిన పనని మనస్ఫూర్తిగా స్వీకరించి పని చేస్తున్నట్లు తెలిపింది. ఇలా పనిచేయడం వల్ల నటనా ఫరిదిని విస్తరించినట్లు అవుతుందంది. కెరీర్ లో సవాళ్లు తనకు కొత్త కాదని...ఆరంభంలోనే ఎన్నో ఛాలెంజిగ్ రోల్స్ పోషించినట్లు గుర్తు చేసుకుంది.ఇప్పటికే టాలీవుడ్...కోలీవుడ్ లో ఫేమస్ అయిన నేపథ్యంలో బాలీవుడ్ సినిమాలపై మరింత ఏకాగ్రతతో పని చేస్తోంది. కొత్త అవకాశాలు వెతికి పట్టుకుంటుంది. %-%అక్క%-% అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. ఇందులో బోల్డ్ బ్యూటీ రాధికా ఆప్టేతో పోటీ పడి మరీ నటిస్తోంది. హిందీలో ఇటీవలే మరో చిత్రానికి ఒకే చెప్పింది. తమిళ్ లో %-%రివాల్వర్ రీటా%-% లో నటిస్తోంది. తెలుగులో మరో రెండు కొత్త చిత్రాలకు గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది.

### టొవినో థామస్ 'నరివెట్ట'కు మంచి రెస్పాన్స్

# త్వరలో తెలుగులో రిలీజ్.!!

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**




మలయాళ హీర టొవినో థామస్ నటించిన లేటెస్ట్ కాప్ యాక్షన్ డ్రామా చిత్రం 'నరివెట్ట' మలయాళం లో విడుదలై మంచి విజయం సాధించింది, టొవినో నటనకు ప్రసంశలు వస్తున్నాయి. మలయాళంలో మంచి ఫాలోయింగ్ ఉన్న ఈ హీరోకు తెలుగులోనూ మంచి గుర్తింపు దక్కింది.త్వరలో 'నరివెట్ట'ను తెలుగులో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

వేసవి కానుకగా మే 23న ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.ఇక తెలుగులో ఈ చిత్రాన్ని ప్రముఖ సంస్థ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్స్ వారు గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.ఈ మేరకు అధికారికంగా వారు ప్రకటించారు.ఇటీవల 'ఐడెంటిటీ' 'ఏఆర్ఎమ్' మూవీస్ లో టొవినో తన పాత్రతో ప్రేక్షకుల్లో మంచి ఇమేజ్ దక్కించుకున్నాడు. ఇప్పుడు ఇలా పోలీస్ స్టోరీ చిత్రంతో వస్తుండటంతో ఈ సినిమాపై కూడా తెలుగు ప్రేక్షకుల్లో బజ్ క్రియేట్ అవుతుంది.

ఇక ఈ సినిమాను అనురాజ్ మనోహర్ డైరెక్ట్ చేస్తుండగా అబిన్ జోసెఫ్ ప్రొడ్యూస్ చేశారు.ఈ సినిమాలో సురాజ్ వెంజరమూడు,చెరణ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తుండగా జేక్స్ బిజోయ్ సంగీతం అందించాడు.

# పవన్ కళ్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

## మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్



పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు.రెంట్,పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కాకు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి. ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.

# కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

## ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు



కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది. ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

# నటుడు కాకపోతే ధనుష్ మంచి చెఫ్!



**సెలబ్రిటీ హోదా...కోట్లాది మంది అభిమానం అందుకోవాలన్నా రాసి పెట్టి ఉండాలి. అది కొందరికి మాత్ర మే సాధ్యమవుతుంది. అనుకోకుండా ఇండస్ట్రికి వచ్చి స్టార్లు అయిన వాళ్లు ఉన్నారు. స్టార్ అవ్వాలని పరిశ్రమకి వచ్చి తిరిగెళ్లిపోయిన వాళ్లు ఉన్నారు. సక్సెస్ అన్నది కొందరికే. పరిశ్రమకొచ్చి సక్సెస్ అయితే అలాంటి వారందరినీ కారణజన్ములనే చెప్పాలి. కోట్ల రూపాయల సంపాదన...ఖరీదైన జీవితం... స్టేటస్.. అభిమా నం సాధ్యమయ్యేది కేవలం సినిమా ఇండస్ట్రీలో మాత్రమే.అందులోనూ తెలుగు, తమిళ ఇండస్ట్రీలో స్టార్ అయ్యాడంటే ఆ క్రేజ్ వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో కోలీవుడ్ నటుడు ధనుష్ ముందుకు ఓ ఆసక్తికర ప్రశ్న వెళ్లింది. నటుడు అయ్యారు కాబట్టి ఈ స్టేటస్ వచ్చింది. ఒకవేళ నటుడు కాకపోతే మీ జీవితం ఎలా ఉండేదని ప్రశ్నించగా.. మరో ఆలోచన లేకుండా మంచి చెఫ్ గా స్టార్ హోటల్ లో ఉద్యోగం చేసేవాడినన్నారు. చిన్న తనం నుంచి వంట అంటే ఇష్టమట.వంటల్లో ప్రయోగాలు చేయడం అంటే చెప్పలేనంత ఇష్టమన్నాడు. చిన్నప్పుడు వంటింట్లో అమ్మ పక్కనే ఉండి వంట చేయడం అలవాటు అయిందన్నాడు. వంట విషయంలో తల్లికి మంచి సహాయకుడిగా ఉండేవాడుట. అలా వంట పనిలో బాగా నలిగినట్లు తెలిపాడు. అన్ని రకాల వంటలు చేయడం వచ్చు అట. ఇప్పుడు కూడా అప్పుడప్పుడు ప్రయోగాలు చేసి డాడ్ కి రూచి చూపిస్తానన్నాడు.ఒకవేళ ధనుష్ చెఫ్ అయితే చిత్ర పరిశ్రమ గొప్ప నటుడిని కోల్పోయేది. బిర్యానీ చేయడంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా మాస్టర్. దోశెలు వేడయంలో రామ్ చరణ్ స్పెషలిస్ట్. రుచికరమైన నాన్ వెజ్ వంటకాలు తయారు చేయించడంలో ప్రభాస్ స్పెషలిస్ట్ అన్న సంగతి తెలిసిందే**

# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్



హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ప్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు- 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613